# అభినవ శశిరేఖవో.. ప్రియతమ శుభలేఖవో..

చిత్రం: గృహప్రవేశం (1982)

పాడినవారు: S P బాలు, S జానకి

గీతరచయిత: జాలాది రాజారావు

సంగీతం: సత్యం

---

**పల్లవి:**

అభినవ శశిరేఖవో.. ప్రియతమ శుభలేఖవో..

అభినవ శశిరేఖవో.. ప్రియతమ శుభలేఖవో..

ఆ తొలిచూపు కిరణాల నెలవంక నీవో..

నవయువ కవిరాజువో..

ప్రియతమ నెలరాజువో..

నా కనుదోయి కమలాన భ్రమరమ్ము నీవో..

నవయువ కవిరాజువో..

ప్రియతమ నెలరాజువో..

**చరణం 1:**

ఆ కనులు.. ఇంద్రనీలాలుగా..

ఈ తనువు.. చంద్ర శిఖరాలుగా..

కదలాడు కళ్యాణివే..

నా హృదయం మధుర సంగీతమై..
కళ్యాణ వీణ స్వరగీతమై..
శృతిచేయు జతగాడివే..

ఆ జతలోన వెతలన్ని చల్లార్చవే..

నవయువ కవిరాజువో..
అభినవ శశిరేఖవో..

**చరణం 2:**

నా వయసు వలపు హరివిల్లుగా..
నా పారిజాతాల పొదరిల్లుగా..
రావోయి రవిశేఖరా..

తొలిసంధ్య మధుర మందారమే..
నీ నుదిటి తిలక సింగారమై..
నూరేళ్ళు వెలిగించనా..

నా నూరేళ్ళ నెలబళ్ళు కరిగించనా..

అభినవ శశిరేఖవో.. ఆ ఆ ఆ.. ప్రియతమ శుభలేఖవో..ఆ ఆ ఆ
అభినవ శశిరేఖవో.. ప్రియతమ శుభలేఖవో..
ఆ తొలిచూపు కిరణాల నెలవంక నీవో..

నవయువ కవిరాజువో.. ఆ ఆ ఆ
ప్రియతమ నెలరాజువో.. ఆ ఆ ఆ
నా కనుదోయి కమలాన భ్రమరమ్ము నీవో..

**అభినవ శశిరేఖవో.. ఆ ఆ ఆ**

**ప్రియతమ నెలరాజువో.. ఆ ఆ ఆ**